**VISAKHAPATNAM APARTMENT RESIDENTS' WELFARE ASSOCIATION (VARWA)**

**Greater Visakha Resident Colony Associations' Federation (NIVAS)**

**Visakhapatnam** **Date: 10.01.2025**

**గౌరవనీయులైన ఆంధ్రప్రదేశ్ విద్యుత్ నియంత్రణా మండలి (ఎ.పి.ఇ.ఆర్.సి) ఛైర్మెన్ గారికి**
విద్యుత్ నియంత్రణ భవన్, 220/132/33/11 కె.వి, ఎ.పి కార్బైడ్స్ ఎస్.ఎస్ ప్రక్కన,
చిన్నె దేవరపాడు రోడ్ , కర్నూల్ 518002, ఆంధ్రప్రదేశ్.

**ఆర్యా,**
విషయం: **స్మార్ట్ మీటర్లకు సంబంధించి 01.01.2025 తేదీన గౌరవ కమీషన్ వారు జారీ చేసిన పబ్లిక్ నోటీసు ప్రకారం సమర్పిస్తున్న అభ్యంతరములు.**

**Ref:** 01) **APERC (Licensee's Duty for Supply of Electricity on Request) Regulation, 2013** లో రెగ్యులేషన్ 4 / 2013 కు చేయతలపెట్టిన 3 వ సవరణ డ్రాఫ్టుతేదీ 1.1.2025 - 02). **APERC (Electricity Supply Code) Regulation, 2004**, లో రెగ్యులేషన్ 5 /2004 కు చేయ తలపెట్టిన 4 వ సవరణ డ్రాఫ్టుతేదీ 1.1.2025 ` 03) **APERC (Security Deposit) Regulation, 2004** లో రెగ్యులేషన్ 6 / 2004 కు చేయ తలపెట్టిన 3 వ సవరణ డ్రాఫ్టుతేదీ 1.1.2025

రిఫరెన్స్ లో చూపిన 3 డ్రాఫ్టులలో స్మార్ట్ మీటర్ల ఏర్పాటు, స్మార్ట్ మీటర్ల బిగించిన అనంతరం చెల్లింపులు,స్మార్ట్ మీటర్లు బిగించే విషయంలో సెక్యూరిటీ డిపాజిట్లు తదితర అంశాలకు సంబంధించి APERC నిబంధనలకు కు సవరణలను ప్రతిపాదించారు. సదరు సవరణల ప్రతిపాదనలకు మా అభ్యంతరాలను తెలియజేస్తున్నాము.

01. రిఫరెన్స్-1, రిఫరెన్స్-2, రిఫరెన్స్-3 లో చూపిన సవరణలు విద్యుత్ పంపిణీ వ్యవస్థను ప్రైవేటీకరించటానికి ఉద్దేశించినవి. ఉదాహరణకు విద్యుత్ పంపిణీ దారులను సూచించటానికి Distribution licensee అన్న పదం వాడారు. ఆంధ్రప్రదేశ్‌లో విద్యుత్ పంపిణీ కోసం లైసెన్సు పొందినవి ప్రభుత్వరంగంలో నడుస్తున్న APSPDCL, APCPDCL, APEPDCL లు మాత్రమే. మరో సంస్థ లైసెన్సుకోసం ప్రయత్నిస్తున్నది. ఇవన్నీ ప్రభుత్వ రంగ సంస్థలే.కనుక వాటిని సూచించటానికి AP DISCOMEs అనివాడవచ్చు. అలాకాకుండా Distribution licensee అన్న పదం వాడటం ఇతర ప్రైవేటు సంస్థలకు కూడా పంపిణీ లైసెన్సులు ఇచ్చే ఉద్దేశంతో ముందు జాగ్రత్తగా వాడిన పదంగా మేము భావిస్తున్నాము.

02. కేంద్ర విద్యుత్ మంత్రిత్వ శాఖ (MoP) 21.7.2021విడుదల చేసిన RDSS గైడ్ లైన్స్ ప్రకారం స్మార్ట్ మీటర్ సంబంధిత డేటా మరియు సేవలను DISCOM కు అందించడానికి, మీటరింగ్ మౌలిక సదుపాయాలను సరఫరా చేయడం, నిర్వహించడం కోసం ఒకే ఏజెన్సీ ఒప్పందం కుదుర్చుకుంటుందని, ఇది మీటరును రూపొందించటం, నిర్మించటం, నిధిని సమకూర్చుకోవటం, సొంతంగా కలిగి ఉండి నిర్వహించటం చేస్తుందని పేర్కొన్నారు.. ఇదే విషయాన్ని 16.3.2023 తేదీ ఆనాటి కేంద్రవిద్యుత్ శాఖా మంత్రిగారు చేసిన పత్రికా ప్రకటనకూడా ఈ *DBFOOT* విషయాన్ని ధృవీకరిస్తున్నది. ప్రస్తుతం మనరాష్ట్రానికి ఆదాని ఎనర్జీ సొల్యూషన్సు నుండి మీటర్లు తయారయి వచ్చియున్నాయి. మీటరును రూపొందించటం, నిర్మించటం, నిధిని సమకూర్చుకోవటం, సొంతంగా కలిగి ఉండి నిర్వహించటం అనేది మీటర్లు సరఫరా చేసిన ఆదాని ఎనర్జీ సొల్యూషన్సు చేస్తుందని స్పష్టమవుతున్నది. కనుక స్మార్‌మీటర్ల ఏర్పాటు అన్నది విద్యుత్ పంపిణీ వ్యవస్థను ప్రైవేటీకరించటానికి ముందస్తు చర్య అని భావిస్తున్నాము.
03. ఈ స్మార్ట్ మీటర్లు AMI మరియు AMR అప్లికేషన్లు కలిగి ఉంటాయి. అంటే ఇది అమలు జరగాలంటే ప్రత్యేకమైన మౌలిక సదుపాయాలు కావాలి. వీటన్నింటినీ అంటే మొత్తం మీటరు ఏర్పాటు నుండి మొదలై, నిర్వహణ, మీటరు బిల్లింగ్ వరకు ఈ ప్రైవేటు ఏజన్సీ నిర్వహిస్తుంది. దీనితోబాటే విద్యుత్ సరఫరా కూడా ప్రైవేట్ ఏజన్సీ పర్యవేక్షణలోకి పోతుంది. కనుక ఇది విద్యుత్ పంపిణీ ప్రైవేటీకరణకు ఉద్దేశించినదని స్పష్టం అవుతున్నది.
04. విద్యుత్ కనెక్షన్లకు ప్రీ పెయిడ్ స్మార్ట్ మీటర్లను పెట్టాలని కేంద్ర ప్రభుత్వం తన విద్యుత్ మంత్రిత్వ శాఖ (MoP) ద్వారా ఆదేశిస్తున్నది. కేంద్ర ప్రభుత్వ ఆదేశాలకు అనుగుణంగా సెంట్రల్ రెగ్యులేటరీ కమీషన్, రాష్ట్ర రెగ్యులేటరీ కమీషన్‌లు తమ నిబంధనలను సవరించుకుంటున్నాయి. ప్రజా ప్రయోజనాలు కాపాడవలసిన సెంట్రల్ రెగ్యులేటరీ కమీషన్, రాష్ట్ర రెగ్యులేటరీ కమీషన్‌లు కేంద్ర ప్రభుత్వ ఆదేశాలను అనుసరిస్తూ స్వతంత్ర స్వభావాన్ని కోల్పోతున్నాయి. రెగ్యులేటరీ నిబంధనలకు ప్రస్తుత ప్రతిపాదిత సవరణలో ఉన్న అంశాలన్నీ కేంద్ర విద్యుత్ మంత్రిత్వ శాఖ (MoP) చెప్పినవే. రెగ్యులేటరీ కమీషన్‌లు స్వతంత్ర స్వభావాన్ని కలిగి ఉండి ప్రజా ప్రయోజనాలు కాపాడేవిగా ఉండాలని, విద్యుత్ పంపిణీని ప్రైవేటీకరించే విధానాలకు మద్దత్తు ఇవ్వరాదని కోరుతున్నాము.

**పై పేరాలలో వివరించిన విధంగా రిఫరెన్స్-1, రిఫరెన్స్-2, రిఫరెన్స్-3 లలో చూపిన సవరణలు విద్యుత్ పంపిణీ వ్యవస్థను ప్రైవేటీకరించటానికి ఉద్దేశించినవి కావున ఈ చట్ట సవరణలను వ్యతిరేకిస్తున్నాము.**

05. భారత పార్లమెంటు చర్చించి ఆమోదించిన చట్టం THE ELECTRICITY ACT, 2003 [No.36 of 2003]కు ఈ సవరణలు భిన్నంగా ఉన్నాయి.. పార్లమెంటు ఆమోదించిన చట్టానికి ఏదైనా సవరణ చేయాలంటే మరల పార్లమెంటు మాత్రమే చేయాలి తప్ప ఈ చట్టానికి విరుద్ధంగా ఆదేశాలు జారీ చేసే అధికారం కేంద్ర ప్రభుత్వానికి లేదు. కావున రిఫరెన్స్-1, రిఫరెన్స్-2, రిఫరెన్స్-3 లలో చూపిన సవరణలు చట్ట విరుద్ధమని తెలియజేస్తున్నాము. అందువలన ఈ సవరణలను ఉపసంహరించుకోవలసిందిగా కోరుతున్నాము.
06. విద్యుత్ వినియోగానికి ఇకమీదట భౌతికంగా బిల్లులు జారీ చేయరని, మొబైల్ ఎస్.ఎం.ఎస్ ద్వారా కాని, వాట్సాప్ ద్వారా కాని, యాప్ ద్వారా కాని ఈ`బిల్లులు పంపుతామని రిఫరెన్స్-2 లో చూపిన సవరణలలో ప్రతిపాదించారు. విద్యుత్ వినియోగానికి పేపరు బిల్లులు ఇవ్వటం వలన దేనికి దేనికి ఎంతెంత చార్జి చేశారో తెలుస్తుంది. అంటే బిల్లులో పారదర్శకత ఉంటుంది. ఎస్.ఎం.ఎస్ ద్వారా కాని, వాట్సాప్ ద్వారా కాని, యాప్ ద్వారా బిల్లులు పంపటం వలన పారదర్శకత ఉండదు. అయినా DISCOM లు వినియోగదారులకు భౌతిక బిల్లులు జారీ చేయడంలో ఇబ్బంది ఏమిటని ప్రశ్నిస్తున్నాము. అలాగే డిస్కామ్‌లు వినియోగదారులకు భౌతికంగా బిల్లులు జారీ

చేస్తే, APERC కి సమస్య ఏమిటని ప్రశ్నిస్తున్నాము. వినియోగదారుడు చెల్లించే బిల్లు పారదర్శకంగా ఉండాలి. అందువలన ఈ`బిల్లులను వ్యతిరేకిస్తున్నాము. పేపరు బిల్లులే కొన సాగించాలని డిమాండు చేస్తున్నాము.

07 పోస్ట్ పెయిడ్ విధానంలో బిల్లు చెల్లించటానికి 15 రోజులు గడువు ఉంటుంది. బిల్లుచెల్లించడానికి, చెల్లించకపోతే పెనాలిటీతో చెల్లించటానికి, అప్పటికీ చెల్లించకపోతే, కనెక్షన్ కట్ చేయటానికి నిర్దిష్టమైన గడువు ఉంటుంది. బిల్లు చెల్లించటానికి వినియోగదారునికి వెసులుబాటు ఉంటుంది. ప్రీ పెయిడ్ విధానంలో అది ఉండదు. ఎప్పుడు డబ్బులు అయిపోతే అప్పుడు కనెక్షన్ కట్ అవుతుంది. రెండు రోజులముందు ఎలర్ట్ మెసేజి పంపుతామని పేర్కొన్నారు. ఎప్పుడు బ్యాలెన్స్ అయిపోతుందో, ఎప్పుడు కరెంటు పోతుందోనని ఆంధోళన చెందుతూ మిగతా పనులు మానుకొని ప్రతి క్షణం ఈ మెసేజ్ కోసం చూస్తూ కూర్చోవటం నిత్యజీవితంలో సాధ్యమయ్యే పని కాదు. అందువలన ప్రీ పెయిడ్ విధానాన్ని మేము వ్యతిరేకిస్తున్నాము.

08. పతిపాదిత ప్రీ పెయిడ్ విధానం అనేది కేవలం విద్యుత్ ఉత్పత్తి సంస్థలకు, పంపిణీ సంస్థలకు ముందుగా డబ్బులు చెల్లించటానికి ఏర్పాటుచేసిన వ్యవస్థ. ఈ సంస్థల వర్కింగ్ కాపిటల్‌భారాన్ని విద్యుత్ ఉత్పత్తి సంస్థల మీద లేకుండా చేయటం కోసం కేంద్రం ఈ విధానాన్ని ప్రతిపాదించింది ఈ ప్రీ పెయిడ్ విధానం ద్వారా పెట్టుబడి భారాన్ని ఉత్పత్తి సంస్థల మీదనుండి వినియోగదారులుగా మా మీదకు నెట్టివేయబోతున్నారు. దీనిని మేము వ్యతిరేకిస్తున్నాము.

09 .సేవలు పొందిన తరువాత వినియోగదారుల నుండి ఛార్జీలు వసూలుచేసే విధానం నుండి, వినియోగదారుడు ముందుగానే చెల్లించి సేవలు పొందే విధానంలోనికి మార్పుచేసే ప్రక్రియే ఈస్మార్ట్ మీటర్ల ప్రతిపాదన. ఈ విధానం వలన వినియోగదారులుగా మేము చాలా ఇబ్బందులను ఎదుర్కొనే అవకాశంవున్నందున ‘‘స్మార్ట్’’ మీటర్ల ఏర్పాటు కోసం రిఫరెన్స్-1, రిఫరెన్స్-2, రిఫరెన్స్-3 లో చూపిన సవరణల ప్రతిపాదనను వ్యతిరేకిస్తున్నాము.

10.ఇప్పటి వరకు వినియోగదారులకు విద్యుత్ శాఖవారే మీటర్లను ఏర్పాటు చేస్తున్నారు. ఒకవేళ మీటరు చెడిపోతే విద్యుత్ డిపార్టుమెంట్ వారే మీటరు మార్చి నూతన మీటరును ఏర్పాటుచేస్తున్నారు. అందుకు భిన్నంగా, స్మార్ట్ మీటరు ఖరీదును, దానికి అనుబంధంగా వాడే పరికరాల ఖర్చును వినియోగదారుడే భరించాలని, లేదంటే పంపిణీ దారుడు స్మార్ట్ మీటరు అమర్చి దానికి అద్దెను వసూలు చేస్తామని రిఫరెన్స్-1లో పేర్కొన్న సవరణలో పేర్కొన్నారు. ఇది వినియోగదారులుగా మా మీద భారాన్ని మోపటమే అవుతుంది. వినియోగదారులుగా ఈ భారాన్ని భరించటం మాకు కష్టం. అందువలన ఈ సవరణ ప్రతిపాదనలను వ్యతిరేకిస్తున్నాము.

పైన వివరించిన కారణాల రీత్యా రిఫరెన్స్-1, రిఫరెన్స్-2, రిఫరెన్స్-3 లలో చూపిన సవరణలను వ్యతిరేకిస్తున్నాము. దేశాభివృద్ధిని, రాష్ట్రాభివృద్ధిని దృష్టిలో ఉంచుకొని సదరు సవరణల ప్రతిపాదనలను ఉపసంహరించుకోవలసిందిగా గౌరవ కమీషన్ వారిని కోరుతున్నాము.

అభివందనలతో

**BB Ganesh, General Secretary, VARWA - 94401 33400**

**Pitta Narayana Murty, General Secretary, NIVAS. 94917 89269**

Address: B 25, Jeevan Soudha Apartments, MMTC Colony Bus Stop,
Seethammadhara, Visakhapatnam – 530022.